కథ

గౌరవనీయులైన శ్రీ కామేశ్వరరావుగారికి,

నమస్తే! నేను మీకు అపరిచితుణ్ణి అయినప్పటికీ, మీకు అత్యంత సన్నిహితుడైన శ్రీ శివరామయ్య ప్రోత్సాహంతో ఈ ఉత్తరం వ్రాస్తున్నాను. శివరాముడు నాకు బాగా సన్నిహితుడు. మీ గురించి తరచు చెబుతూ ఉంటాడు. నా గురించి, మా కుటుంబ పరిస్థితుల గురించి కూడా మీకు చెప్తూ ఉంటాడు.



మీ రెండవ అబ్బాయికి, మా అమ్మాయిని యిచ్చి వివాహం చేస్తే ఎంతో బాగుంటుందని-ఈడూ, జోడూ, చూడ ముచ్చటగా ఉంటుందని, శివరాముడు ఎప్పుడూ అంటుంటాడు. ఈ ఉత్తరం వ్రాయటంలోని ముఖ్యోద్దేశం కూడా అదే!

పోతే- నా గురించి, మా కుటుంబ పరిస్థితుల గురించి మీకు తెలియజేయటం ఎంతో అవసరంగా భావిస్తున్నాను. నేను ఇక్కడి పేపరు మిల్లులో ఎక్కౌంట్ సెక్షన్ ఇన్‌చార్జ్‌గా పనిచేస్తున్నాను. గత పదిహేను సంవత్సరాలుగా ఈ మిల్లులోనే పనిచేస్తున్నాను. నాకు ఒక అబ్బాయి, ఇద్దరు అమ్మాయిలు. పెద్ద అమ్మాయికి వివాహం అయ్యింది. అల్లుడు ఎమ్.ఎస్సీ-లెక్చరర్‌గా పనిచేస్తున్నాడు. అమ్మాయి తరువాత, అబ్బాయి కంప్యూటర్ సైన్స్‌లో ఎమ్.టెక్ చేశాడు. టాటా కన్సల్టెన్సీలో ప్రస్తుతం వర్క్ చేస్తున్నాడు. ఆఖరి అమ్మాయి, బి.యస్సీ-బిఇడి చేసింది. ఈ అమ్మాయినే-మీ రెండవ అబ్బాయికి ఇవ్వాలని మా ఆకాంక్ష!

అమ్మాయికి 22 సంవత్సరాలు. ఎత్తు 5 అడుగుల మూడు అంగుళాలు. అందంగానే ఉంటుంది.

నాకు ఇద్దరు అన్నలు, ఒక తమ్ముడు, చెల్లి ఉన్నారు. అందరూ కూడా, చాలామంచి హోదా గల ఉద్యోగాలలో స్థిరపడ్డవారే! మా పెద్ద అన్నగారు ఆర్ అండ్ బిలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు. మా రెండవ అన్నగారు గవర్నమెంటు కాలేజీ ప్రిన్స్‌పాల్‌గా చేస్తున్నారు. తమ్ముడు ఇంజనీరు. ఇక్కడి పేపరు మిల్లులోనే చేస్తున్నాడు. చెల్లి స్టేట్ బ్యాంక్‌లో వర్క్ చేస్తుంది. నా భార్య తరపు బంధువర్గం అంతా కూడా చాలా ఎడ్యుకేటెడ్.

మీ కుటుంబంలో కూడా అంతా మంచి చదువులు చదివినవారని, మంచి మంచి ఉద్యోగాలలో స్థిరపడిన వారేనని, శివరాముడు చెబుతూ ఉంటాడు. చాలా సంతోషం.

మన కుటుంబాల మధ్య-ఈ పిల్లల వివాహంతో బాంధవ్యం ఏర్పడాలని ఆకాంక్షిస్తున్నాను.

మీ వీలును బట్టి ఒకసారి..రాజమండ్రి వస్తే, అమ్మాయిని చూచి వెళ్ళవచ్చు. తప్పనిసరిగా వస్తారని తలుస్తాను.

ఉత్తరం వ్రాయించగోర్తాను.

-భాస్కరరావు.

రాజమండ్రి.

15-4-99.

★★★

గౌరవ శ్రీ కామేశ్వరరావుగార్కి, భాస్కరరావు నమస్కరించి వ్రాయునది-

ఓ నెల రోజుల క్రితం నేను మీకు ఒక ఉత్తరం వ్రాశాను. అది అందే ఉంటుందని తలుస్తాను. మా అమ్మాయిని మీ రెండవ అబ్బాయికి ఇచ్చి వివాహం చేయాలనే తలంపుతో, మా కుటుంబ పరిస్థితులన్నీ వివరించాను ఆ ఉత్తరంలో!

కానీ ఎందుచేతనో మీ నుంచి ఏ విధమైన సమాధానం రాలేదు. మీరు వస్తారని కూడా ఎదురుచూశాం. కానీ రాలేదు మీరు.

అమ్మాయి గురించి ఎక్కువగా వ్రాస్తే గొప్పలు చెప్పుకున్నట్లుంటుందని అంతగా వ్రాయలేదు. మరి అమ్మాయిని గురించిన వివరాలు పూర్తిగా తెలియకపోవటం వల్ల మీరు ఈ విషయంలో అంత ఆసక్తి చూపలేదేమోనని, ఈ ఉత్తరం వ్రాస్తున్నాను.

అమ్మాయి బి.యస్సి.బియిడి చేసింది. ప్రస్తుతం ఖాళీగా ఉంది. అబ్బాయికి అభ్యంతరం లేకపోతే జాబ్ చేస్తుంది.

చాలా తెల్లగా ఉంటుంది. అందమయిన ముఖం.

చాలా మంచి హాబీస్ ఉన్నాయి అమ్మాయికి. సంగీతంలో ప్రావీణ్యం ఉంది. బాగా పాడుతుంది. వీణ చాలా బాగా వాయిస్తుంది. కాలేజీలో చాలాసార్లు బహుమతులు పొందింది.

వీటితోపాటు ఇంటి పనులు చక్కగా చేయగలదు. అన్నిరకాల వంటలు చేయగలదు. అమ్మాయి చేసిన క్రొత్త వంటలను అన్నిరకాల పత్రికలు ప్రచురించాయి.

అప్పుడప్పుడూ పత్రికలకు కథలు కూడా వ్రాస్తుంది. 'లలిత ప్రియ' కలం పేరుతో ప్రచురింపబడే కథలు అమ్మాయి వ్రాసినవే.

దయచేసి మీరు ఒకసారి వచ్చి అమ్మాయిని చూసి వెళితే ఎంతయినా కృతజ్ఞుడిని. శివరాముడు కూడా మీకు ఉత్తరం వ్రాస్తూ ఉంటాడు.

తప్పక వస్తారని ఆకాంక్షిస్తాను.

- భాస్కరరావు,

రాజమండ్రి,

29-5-'99.

★★★

శ్రీ కామేశ్వరరావుగార్కి,

నేను ఇంతకు ముందు మీకు రెండు ఉత్తరాలు వ్రాశాను. నెలలు గడిచిపోయినా మీ నుండి సమాధానం రాకపోవటంతో-తిరిగి ఈ ఉత్తరం వ్రాస్తున్నాను.

నా మొదటి ఉత్తరంలో మా కుటుంబం యొక్క మంచి చెడ్డలు వివరంగా వ్రాశాను.

నా రెండవ ఉత్తరంలో అమ్మాయిని గురించి వివరాలు పూర్తిగా తెలియజేశాను.

అయినా మీ నుంచి ఉత్తరం రాలేదు. కారణం, నేను ఊహించగలను. మా కుటుంబంలో పేరు పెట్టగల లోపం లేదు. అమ్మాయి అందచందాలలోను, చదువు సంస్కారం ఇతర విషయాల్లోను-ఏ అమ్మాయికి తీసిపోదు! ఈ విషయాలు మీకు తెల్సినా మౌనం వహించారంటే-మరో విషయం మీకు వ్రాయకపోవటమే ముఖ్యకారణం అని భావిస్తున్నాను. అందుకే ఖచ్చితంగా వ్రాస్తున్నాను.

అమ్మాయికి రెండు లక్షల రూపాయలు కట్నంగా ఇస్తాము. ఇరవై తులాల వరకూ బంగారం పెడతాము. ఆడపడుచు కట్నంగా పాతికవేలు ఇవ్వాలని అనుకుంటున్నాము. అబ్బాయి సూటు నిమిత్తం ఎంత అయితే అంత సొమ్ము మేమే ఇస్తాము. పెండ్లి అయ్యాక కాపురం పెట్టే సమయంలో ఇంట్లోకి కావలసిన సామాగ్రి అంతా మేమే అమర్చి పెడతాము.

మీకు నచ్చితే ఒకసారి వచ్చి మాతో సంప్రదించి వెళ్ళవచ్చు-

- భాస్కరరావు.

★★★

విజయవాడ, 31-5'-99.

గౌ. శ్రీ భాస్కరరావుగార్కి,

కామేశ్వరరావు అనేక నమస్కారములతో వ్రాయునది-

మీరు వ్రాసిన ఉత్తరములు అందినవి. కొన్ని కారణాల వల్ల ఉత్తరం వ్రాయనందుకు మన్నించగలరు. మీ మూడవ ఉత్తరం అందిన వెంటనే సమాధానం మీకు వ్రాస్తున్నాను.

అబ్బాయితో సహా-మేము, రేపు 5-6-99వ తేదీన రాజమండ్రి వస్తున్నాము. అబ్బాయికి అమ్మాయి, అమ్మాయికి అబ్బాయి, నచ్చితే-అదేరోజు తాంబూలాలు తీసుకుందాము. మీతో సంబంధం అందుకోవటానికి-మేము ఎంతో ఆనందిస్తున్నాము.

అన్ని వివరాలు స్వయంగా మాట్లాడుకుందాము.

శుభాకాంక్షలతో

-కామేశ్వరరావు

★★★

రాజమండ్రి,
6-6-'99

శ్రీ కామేశ్వరరావుగార్కి,

మీరు, కుటుంబ స తంగా మా అమ్మాయి చూడటానికి వచ్చినందు కృతజ్ఞులం. మీరు, మీ ఉ రంలో వ్రాసినట్లు అయిద తేదీకి, అబ్బాయితో స వచ్చినందుకు సంతోషం.

నేను మీకు ముందు ఒక ఉత్తరం వ్రాశాన అందులో మా కుటుంబ గురించి, మా బంధువర్గ గురించి పూర్తిగా వివర చాను. కానీ మేమంతా, ఎం ఉన్నత స్థానాలలో ఉనా మాది ఎంత సంస్కారవంత యిన కుటుంబం అయిన మీకు అవసరం లేక యింది! నా రెండవ ఉ రంలో, అమ్మాయి అంద దాలు, చదువు వివరాల హాబీలు పూర్తిగా వ్రాశాన కానీ, అమ్మాయి గుణగణ విషయంలోగానీ, అంద దాల విషయంలోగాని, మీ అంత పట్టింపు ఉన్న కన్పించలేదు. నా మూడ ఉత్తరం మాత్రం, మిమ్మ కదిలించింది? హడావి పెట్టింది! వెంటనే బయల రేలా చేసింది. కారణం అ రెండు లక్షల రూపాయల విలువయిన ఉత్తరం మ రెండు లక్షలేకాక, లక్ష ఖరీదు చేసే బంగారం, ఇంకా ఎన్నో బహుమతులతో చేరిన ఉత్తరం కాబట్టి, వెం నే తొందరపడేలా చేసింది మిమ్మల్ని! కానీ కామేశ్వర వుగారూ కేవలం డబ్బుకే ప్రాధాన్యం ఇచ్చే మీతో సంబంధం అందుకోవటానికి మాత్రం మేము తొందరప ం లేదు.

మేము ఆశించేది మా అమ్మాయిని, తల్లిదండ్రుల్లా చూసుకునే అత్తమామల్ని.

అంతేగాని, ఎంతరేటు ఎక్కువ రాబట్టాలా? అని చూసే దళారీలను మాత్ర కాదు. మీతో వియ్యం అందుకోవడం ఇష్టంలేకనే అమ్మాయిని మీకు చూప లేదు.

అనుకోని కారణాల వ మా అన్నయ్యగారి ఊరు వెళ్ళిందని- ఆరోజు మీకు ప్పిన విషయం అబద్ధం.


కానీ, అమ్మాయిని చ డకపోయినప్పటికీ, కేవలం ఫోటో చూసి-తాంబూాల ు తీసుకొనే నిర్ణయానికి వచ్చారు మీరు. అంటే-అమ్మాయి గురించి మీకు ఏ విధమైన పట్టింపులేదన్నమాట!

మీరు పట్టించుకొనేది రెండు లక్షల కట్నం-లక్ష బంగారమూను! అంతేగా?

కేవలం డబ్బుకు ముడిపడిపోయిన మీరు-మీ పుత్రుడు- మా అమ్మాయిని ఎంత సుఖపెట్టగలరో మేం ఊహించగలం! అందుకే మేం ఒక నిర్ణయానికి వచ్చాం.

ఈ వివాహానికి మీరు సిద్ధంగా ఉన్నప్పటికీ మేము మాత్రం సంసిద్ధంగా లేము. ఈ విషయం తెల్పటానికి చింతిస్తున్నాను.

మాకంటే కూడా ఎక్కువ కట్నం ఇవ్వగల మరెంతో మంది అమ్మాయిల తల్లిదండ్రులు మీ అబ్బాయికోసం 'క్యూ'లో నిలబడతారు. మీ అబ్బాయిని ఆ 'క్యూ' ముందు నిలబెట్టి, వేలం వేయండి!




ఎంత ఎక్కువ పలికితే అంతా రాబట్టి ఆ తర్వాతే వివాహం చేయండి!

నా తాహతుకి నేనివ్వగల కట్నంతో ఒక సంబంధం నిశ్చయం చేశాను మా అమ్మాయికి.

అబ్బాయి, మీ అబ్బాయిలా ఇంజనీరు కాదు. చిన్న ఎలిమెంటరీ స్కూలు టీచరు.

అయినా, అమ్మాయిని ప్రేమగా చూసుకునే సంస్కారవంతుడు.

అబ్బాయి తల్లిదండ్రులు దురాశపరులు, దళారీలు మాత్రం కాదు!

అమ్మాయిని స్వంత కూతురిలా చూసుకునే ప్రేమమూర్తులు!

మా అమ్మాయిలాంటి సౌశీల్యవతులని, కేవలం 'డబ్బు' ఆశతో కోల్పోతున్న దురదృష్టవంతులని తలుచుకుంటే జాలివేస్తుంది నాకు! మా అమ్మాయి అదృష్టానికి సంతోషం కల్గుతుంది మరి.

★

**బద్దిగం పాండురంగారెడ్డి**